ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 11
సంచిక : 71
పేజీలు : 3
బుధవారం, అక్టోబర్ 15, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు

**-అభినందించిన పోలీస్ కమిషనర్**



**టీ మీడియా, అక్టోబర్ 14 ,ఖమ్మం:**2024 -25 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ,నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను పలువురు పోలీస్ సిబ్బందికి పతకాలు లభించాయి. పతకాలు పొందిన వారిలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు,తో పాటు పోలీస్ సిబ్బంది వున్నారు. మహోన్నత సేవ పతకం (01) ఉత్తమ సేవ పతకం (05) సేవ పతకం (64) ఉత్కృష్ట పతకాలు (12) సాధించారు. ఈ నేపథ్యంలో మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా 82 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు అందజేసి అభినందించారు.

మిగతా 2లో

# పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**టీ మీడియా,అక్టోబర్ 14, భద్రాద్రి కొత్తగూడెం:** వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.మంగళవారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలు–కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖాధికారులు మరియు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2,38,177 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉందని, అందులో సన్నరకం 2,02,862 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 35,315 మెట్రిక్ టన్నులు ఉంటాయని తెలిపారు. ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 193 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలను వివరించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,389, సాధారణ గ్రేడ్ రకానికి రూ.2,369 మరియు సన్న రకంధాన్యానికి అదనంగా 500 రూపాయలు ప్రతి క్వింటాకు 2889 మద్దతు ధర నిర్ణయించబడిందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, టార్పాలిన్‌లు, తేమ కొలిచే యంత్రాలు, తూకపు పరికరాలు, గన్నీ సంచులు వంటి సదుపాయాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.రైతులకు టోకెన్ల వ్యవస్థ ద్వారా రద్దీ నియంత్రణ చేపట్టాలని, రైతు ఆధార్ కార్డుతో లింక్ అయిన మొబైల్ నంబర్‌కి వచ్చే %ఓూ% ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పారు. గన్నీ సంచులు ఆన్లైన్‌లో నమోదు చేసిన రైతులకు మాత్రమే ఇవ్వాలని, సంచులు తీసుకున్న వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. మన జిల్లాకు పొరుగు రాష్ట్రాల నుండి ధాన్యం రాకను నివారించేందుకు సరిహద్దుల్లో 6 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట నిఘా అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రతి రైతు ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులతో రావాలని సూచించారు.రైతులకు ధాన్యం విక్రయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్నీ సంచులకు ట్యాగ్, సెంటర్ నెంబర్ వేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలన్నారు.రైతు ఐరిస్ స్కానర్ ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియ పూర్తి అవుతుందని, రైతు వ్యక్తిగతంగా అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. తూకపు బాట్లు తనిఖీ చేసి సీల్స్ వేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సీఎంఆర్ 2025–26 రబీ సీజన్‌కి సంబంధించిన డెలివరీలను సకాలంలో పూర్తి చేసేలా రైస్ మిల్లులను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి రుక్మిణి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్ బాబు,డీసీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి బాబురావు, రవాణా శాఖ అధికారి వెంకటరమణ , తూనికలు–కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆనందరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు

**-గాంధీభవన్‌కు తాకిన అలజడి**

**టీ మీడియా, అక్టోబర్ 14 ,సూర్యాపేట**
:గాంధీభవన్‌కు తాకిన అలజడికాంగ్రెస్ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం తర్వాత సూర్యాపేట నియోజక వర్గ ఇన్‌చార్జ్ పదవి కోసం కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు మొదలైంది. రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తమ్ రెడ్డిని సూర్యాపేట నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా ప్రకటించాలని ఆయన అనుచరులు కోరుతున్నారు.సూర్యాపేట ఇన్‌చార్జ్ కోసం కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు.. గాంధీభవన్‌కు తాకిన అలజడికాంగ్రెస్ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం తర్వాత సూర్యాపేట నియోజక వర్గ ఇన్‌చార్జ్ పదవి కోసం కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు మొదలైంది. రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తమ్ రెడ్డిని సూర్యాపేట నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా ప్రకటించాలని ఆయన అనుచరులు కోరుతున్నారు. అధ్యక్ష ఎన్నికల కోసం పరిశీలకులు తెలంగాణలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్వోత్తమ్ రెడ్డిని సూర్యాపేట ఇన్‌చార్జ్‌గా ప్రకటించాలని కోరుతూ రెండు రోజుల క్రితం గాంధీభవన్‌లో ఆయన అనుచరులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.ఇటీవల రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అయితే ఇవాళ సర్వోత్తమ్ రెడ్డి వర్గానికి పోటీగా పటేల్ రమేష్ రెడ్డి అనుచరుల గాంధీభవన్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు అసెంబ్లీ ఎన్నికల్లో చివరి నిముషం వరకు సూర్యాపేట టికెట్ కోసం ప్రయత్నించినా పటేల్ రమేష్ రెడ్డికి దక్కలేదు. ఆయన స్థానంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డికి టికెట్ దక్కినా ఆయన గెలవలేకపోయారు. రెండుసార్లు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లను త్యాగం చేసిన.. పటేల్ రమేష్ రెడ్డికి ఇన్‌చార్జ్ ఇవ్వాలని అనుచరులు గాంధీభవన్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో సూర్యాపేట ఇన్‌చార్జ్‌గా ఎవరిని నియమిస్తారనే అంశం ఆసక్తికరంగా మారింది.

# మైలవరం ఇటుకలపేరుతో మోసం

**-లెక్కల్లో తేడాలు**



**టీ మీడియా, అక్టోబర్ 14 ,కొణిజర్ల**
:తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల కట్టడాలు ప్రారంభించడంతో ఇటుకలకు డిమాండ్ పెర గడంతో ఒక్కసారిగా స్థానిక ఇటుక బట్టి వ్యాపారులు ధరలు అమాంతం పెంచారు. ఇది అదనుగా చూసుకొని మైలవరం ఇటుకల పేరుతో ఆంధ్ర నుండి ఇటుక బట్టి వ్యాపారస్తులు కొందరు తెలంగాణకు లారీల్లో ఇటుకల తీసుకువచ్చి మోసపూరిత వ్యాపారం ప్రారంభించారు. ప్రజలు ఈ మోసానికి గురికాకుండా జాగ్రత్త పడాలని భారత కమ్యూనిస్టు పార్టీ కొణిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు విజ్ఞప్తి చేశారు. ఇటుకలను కచ్చితంగా లెక్కించి డబ్బులు చెల్లించాలని కోరారు. తెలంగాణ వ్యాపారస్తులు ఇటుక ఒక్కింటికి 9 రూపాయల ధరకు అమ్ముతుండగా , మైలవరం ఇటుకలు నాణ్యత గల ఇటుకలంటూ ఇటుక ఒక్కింటికి 8 రూపాయల ధర చెప్పటంతో ఇందిర ఇళ్ల లబ్ధిదారులు మైలవరం ఇటుకలు కొంటున్నారు. కానీ అసలు మోసం ఇక్కడే మొదలవుతుంది . మైలవరం నుండి ఇటుకలను లారీల్లో భారీగా తీసుకువచ్చి అమ్ముతున్నారు. ఇటుకలను లెక్కపెట్టే సందర్భంలో ప్రతి 50 ఇటుకలకు ఒక ఇటుకను ప్రక్కన పెడతారు. ఆ తర్వాత ప్రక్కన పెట్టిన ఇటుకలను లెక్కపెట్టి మొత్తంగా ఇటుకలకు డబ్బులు కట్టించుకుంటారు. ప్రతి లోడుకు ఒక ఏడుగురు సభ్యులు లారీపై వచ్చి , ఒక నలుగురు లారీపై నుండి ఇటుకలను కిందకు పడవేస్తారు. కొనుగోలుదారుడు లెక్కపెట్టు కొని ప్రక్కన పేర్చుకుంటారు. మరో ముగ్గురు వ్యాపారస్తులు ఇటుకల కొనుగోలుదారులను ,

మిగతా 2లో

# సకల సౌకర్యాలతో మండల సముదాయం



**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టీ మీడియా,అక్టోబర్ 14,ఖమ్మం:**సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణం పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. సమీకృత మండల కార్యాలయ సముదాయ భవనాల నిర్మాణ మ్యాప్ లను పరిశీలించి, ఆర్ అండ్ బీ అధికారులు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఖమ్మం రూరల్ మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని వసతులతో ఉండే విధంగా నిర్మించాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు, భవనాలు, కావాల్సిన వసతుల నమూనా తయారు చేయాలని అన్నారు.మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ మొదలగు అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. మండల కార్యాలయం నిర్మించిన తర్వాత నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. అంతర్గంగా 30 ఫీట్ల రోడ్డు, ఫైర్ సేఫ్టీ సూచనలు పాటిస్తూ నిర్మాణాలు జరగాలని అన్నారు. మండల కార్యాలయ సముదాయానికి అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు సమకూర్చుకునేలా ప్లాన్ లో పొందుపర్చాలని అన్నారు. సమీకృత మండల కార్యాలయ సముదాయం వద్ద అవసరమైన పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా త్రాగు నీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫ్లోర్ లో ప్రజల వెయిటింగ్ ఏరియా ఉండాలని, అక్కడ త్రాగు నీటి ట్యాప్ ఉండాలని అన్నారు. కార్యాలయాల్లో ఫైల్స్ పెట్టెందుకు స్టోరేజ్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్%డబీ డిఇ భగవాన్, ఏఇ కోటేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యశాఖ అధికారి

**టీ మీడియా , అక్టోబర్ 14 మహబూబాబాద్:**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వైధ్యాదికారి అక్కడి వైద్య సేవల అమలును సమగ్రంగా పరిశీలించారు. ఆయన ముందుగా అవుట్ పేషెంట్ విభాగాన్ని సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవల విధానాన్ని ప్రత్యక్షంగా గమనించారు.ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సవివరంగా ఆరా తీసి, తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే సిబ్బందితో సమావేశమై, సేవా ధోరణి, రికార్డు నిర్వహణ, ఔషధాల సరఫరా, శుభ్రత మరియు వ్యాధి నివారణ చర్యల అమలు వంటి అంశాలపై సమీక్ష జరిపారు.వైద్య సిబ్బందికి రోగుల పట్ల మరింత శ్రద్ధ, మర్యాద మరియు సేవాభావంతో వ్యవహరించవలసిందిగా సూచించారు. ప్రజలకు సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో పరిశుభ్రత, రికార్డు నిర్వహణ, ల్యాబ్ సేవలు, మాతా-శిశు ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, ప్రజారోగ్య కార్యక్రమాల పురోగతిపై ఆయన ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని,అన్ని జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సమగ్రంగా అమలు చేయాలని, ప్రతి కార్యక్రమం లక్ష్యాలు పూర్తిగా నెరవేర్చబడేలా కృషి



చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, అనిల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీసులు శ్రమదానం..

## -ఎస్సై సంధ్య చొరవ ప్రశంసనీయం

**టీ మీడియా, అక్టోబర్ 14,ఏన్కూర్** :

రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఏన్కూరు ఎస్ ఐ సంధ్య ఆధ్వర్యంలో తల్లాడ నుండి కొత్తగూడెం వెళ్లే ప్రధాన రహదారిపై మోకాలు లోతు ఉన్న గుంతల మొత్తం ఏన్కూర్ పోలీసులు శ్రమదానంకు పూడ్చివేశారు.ఎవరో వస్తారు ఏదో చేస్తారని అనుకోకుండా గుంతల పూడ్చివేతకు పోలీసుల శ్రీకారం చుట్టడంతో రోడ్లపై వాహనాల్లో ప్రయాణికులు పోలీసులు చేస్తున్న శ్రమదానానికి హర్షం వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ లోనే విధులు నిర్వహిస్తున్న పోలీసులు ఈ లాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రజల నుండి ప్రయాణికుల నుండి హర్షం వ్యక్తమయ్యాయి.సుమారు మూడు కిలోమీటర్ల మేరకు ఉన్న గుంతలను పూడ్చివేయడంతో ప్రయాణానికి వాహనదారులకు సులభతరమైంది. ఎస్ఐ సంధ్య చేపట్టిన ఈ యొక్క సామాజిక సేవా కార్యక్రమానికి ప్రజలను మంచి స్పందన వచ్చింది.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్, శ్రీహరి, రాజేందర్, శంకరు, రవి, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్స్ సన్నాహక సమావేశం

**టీ మీడియా, అక్టోబర్ 14 ,మధిర :**

మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రధానోపాధ్యాయులు శ్రీ తోట నరసింహారావు గారి అధ్యక్షతన మధిర మండల స్థాయి పాఠశాలల క్రీడాపోటీల నిర్వహణలి కు సంబంధించి సన్నాహక సమావేశం జరిగింది. ఈ సంవత్సరం మండల గేమ్స్ కు మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదిక కానుంది.లి గేమ్స్ కన్వీనర్ గా శ్రీ తోట నరసింహారావు గారి అధ్యక్షతన ఈ సన్నాక సమావేశం నిర్వహించగా ఇందులో, మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్, జడ్.పి.హెచ్.ఎస్ మాటూరు ప్రధాన ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీహరి గారు, ఖమ్మం జిల్లా ఎస్జీఎఫ్ జాయింట్ సెక్రటరీ,పిడి చిన్ని, మధిర మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో జరిగే ఈ క్రీడా పోటీలలో అందరూ పాల్గొని, ఎటువంటి వివాదాలకు తావు లేకుండా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ విజయవంతం చేయవలసిందిగా మడుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయి క్రీడా పోటీల కన్వీనర్ శ్రీ తోట నరసింహారావు పిలుపునిచ్చారు. అనంతరం మాట్లాడిన మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ గారు, క్రీడలు విద్యార్థులకు మానసికోల్లాసాన్ని కలిగించడంతోపాటు, శారీరక పరిపుష్టిని అందిస్తూ గెలుపు- ఓటములు జీవితంలో చాలా సహజమైనటువంటివనే తత్వాన్ని కూడా బోధిస్తాయని తెలిపారు. %వా+ఫీ% జాయింట్ సెక్రటరీ,పిడి చిన్ని మాట్లాడారు.



# విశ్వవిద్యాలయ అభివృద్ధి అందరి బాధ్యత

## కేయూ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కే ప్రతాపరెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 14 ,ఖమ్మం**

: విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అప్పుడే అగ్రగామిగా నిలుస్తామని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కె ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో కలియతిరిగి కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, తరగతి గదులు విద్యార్థుల బోధన తీరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. అధ్యాపకులు సమయపాలన పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే వారు భవిష్యత్తులో సమాజంలో రాణించి గుర్తింపు సాధిస్తారని ఫలితంగా విశ్వవిద్యాలయానికి మరింత గుర్తింపు తో పాటు అగ్రగామిగా నిలుస్తామని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల సమస్యలతో పాటు సిబ్బంది, విద్యార్థుల వివరాలను ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అన్ని హంగులతో కూడిన అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ తో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్, సూపరిండెంట్ శ్రీనివాస్, పర్సనల్ అసిస్టెంట్ రవి, లైబ్రరీయన్ కె వెంకట నరసయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

# సర్ఫేస్ బదిలీ కౌన్సిలింగ్

**టీ మీడియా,అక్టోబర్ 14, రామవరం:**

కొత్తగూడెం ఏరియాలో పని చేస్తున్న అర్హత కలిగిన ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ వారికి సర్ఫేస్ బదిలీ కోసం మంగళారం కౌన్సిలింగ్ నిర్వహించారు. కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని అండర్ గ్రౌండ్ నందు పని చేస్తున్న ఫిట్టర్, ఎలక్ట్రిషయన్ డిసిగ్నేషన్



వారికి సత్తుపల్లిలోని జెవిఆర్ఓసి.%క్ష్మీక్ష్మీ%, జెవిఆర్ సిహెచ్ పి, కిష్టారం ఓసిలలో (సర్ఫేస్) ఫిట్టర్ (10), ఎలక్ట్రిషన్ (16) కోసం వారి అర్హతలను పరిశీలించుట కొరకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజినీర్ కె.సూర్యనారాయణ రాజు, డిజిఎం(పర్సనల్) జీ.వి.మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్.యోహన్ పాల్గొన్నారు.



# అధిక వర్షాలతో పత్తి రైతు చిత్తు

**టీ మీడియా,అక్టోబర్ 14,చంద్రుగొండ :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో గత రెండు నెలలుగా కురుస్తున్న వర్షాలతో పత్తి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. చంద్రుగొండ మండలంలో పోకలగూడెం, రావికంపాడు, తుంగారం, రేపల్లెవాడ, తిప్పనపల్లి గ్రామాల్లో రైతులు 6 వేల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారు. గత రెండు నెలలుగా కురుస్తున్న వానలతో చేతికొచ్చిన పత్తి పంట నేలపాలు అవుతున్నట్లు రైతులు వాపోతున్నారు. వర్షాల కారణంగా చేతికొచ్చిన పత్తి కాయలు పగలకుండా నల్లగా మారడం, నేలపై రాలిపోవడం, పగిలిన పత్తి కాయలు బూజుతో నల్లగా ఉండటం వంటివి జరుగుతున్నాయి. అధిక వర్షాల వల్ల ఈ ఏడాది నష్టం వచ్చే అవకాశాలు ఉన్నాయని పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి అధిక వర్షాలతో నష్టపోయిన పత్తి రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



# గ్రంథాలయానికి వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

**టీ మీడియా,అక్టోబర్ 14,ఇల్లెందు :**

ఇల్లెందు గ్రంథాలయానికి వాటర్ ప్యూరిఫైయర్‌ను కోల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కల్పనా చౌదరి వితరణగా అందజేశారు. శాఖా గ్రంథాలయం ఇల్లెందు నందు జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ పసుపులేటి వీరబాబు సమక్షంలో ఆమె వాటర్ ప్యూరిఫైయర్‌ను మంగళవారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ నిర్వాహకురాలు ఆర్.రుక్మిణి, యూత్ సన్నీ, విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# మైలవరం ఇటుకలపేరుతో మోసం

చుట్టుపక్కల వారిని మాటల్లో దింపి ప్రతి 50 ఇటుకలకు ప్రక్కన వేసే ఇటుకల కుప్పలో అదనంగా ఇటుకలను చేరవేస్తారు . ఈ విధంగా చాలామంది కొణిజర్ల, వైరా, తల్లాడ, మండలాల్లోని గ్రామాలతో పాటు జిల్లాలో కూడా అనేక గ్రామాల్లో మైలవరం నుండి వచ్చే ఇటుకల వ్యాపారస్తుల మోసానికి గురవుతున్నారు. కొణిజర్ల మండలంలోని , పెద్ద మునగాల , పల్లిపాడు లోని కొంతమంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఈ ఉచ్చులో చిక్కుకుపోయారు. జిల్లాలోని చాలా గ్రామాల్లో ఇల్లు నిర్మించుకొని పేదవారు నిరక్షరాస్యులు కావడం ఈ మోసాన్ని గుర్తించకపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో ఉన్న పెద్దలు యువకులు ఈ మోసాన్ని ప్రజలందరూ గ్రహించే విధంగా తెలపాలని భారత కమ్యూనిస్టు పార్టీ కొణిజర్ల మండల కార్యదర్శి తెలియజేశారు. పోలీస్ శాఖ కూడా ఇటువంటి మోసగాళ్ల పట్ల ఒక చూపు వారిపై ఉంచి ఇటువంటి మోసాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

**పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు**

ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలు

## అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**టీ మీడియా,అక్టోబర్ 14,ఖమ్మం:**క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజలి క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ క్రింద జిల్లాలో అనుమతులు, రెన్యువల్స్ కోసం వచ్చిన దరఖాస్తులలో ఆమోదించినవి, తిరస్కరించిన, పెండింగ్ లో ఉన్న వాటిపై వైద్య అధికారులతో సమీక్షించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ఆసుపత్రులను సీజ్ చేసిన తర్వాత కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులలో సరైన ఆధారాలతో కౌంటర్ దాఖలు చేయాలని అధికారులకు తెలిపారు. కౌంటర్లను ఒకటికి రెండుసార్లు పరిశీలించి, సిపి, లా అండ్ ఆర్డర్ డిసిపి అభిప్రాయం తీసుకుని పక్కాగా ఉండేలా దాఖలు చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన పరికరాల కొనుగోలు నిబంధనల ప్రకారం జరగాలని, పరికరాలను నేరుగా నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలని, పెద్ద యంత్రాలు కొనుగోలు ఈ ప్రొక్యూర్ మెంట్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ అదనపు డీసీపీ ప్రసాదరావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందునాయక్, ఐఎంఏ అధ్యక్షులు డా. రెహానా బేగం, ప్రోగ్రాం అధికారులు వెంకట రమణ, రామారావు, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. నరేందర్, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్ గౌడ్,




అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

